



ఆదివారం 10 ఆగస్టు 2025 పేజీలు : 10



# భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్‌లు

- నల్లమల్ల తరహాలోనే రాష్ట్రంలో ఇతర జిల్లాల్లోనూ ప్రారంభిస్తాం
- ఇందిరా సౌర గిరిజల వికాస పథకం అమలును వేగవంతం చేయాలి
- సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

# ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి

- గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలు పంపాలి



# సమయ పాలన పాటించని ఆర్టీసీ బస్సులు
# పడిగా పులుకాస్తున్న ప్రయాణికులు

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రం నర్వ నుంచి వయా మరికల్ మీదుగా గతంలో నడిచిన విధంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు నేరుగా బస్సు సదుపాయం లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వైద్య అవసరాలు, విద్య, ఉద్యోగాలు, వ్యక్తిగత పనులు కోసం ప్రతిరోజూ పలువురు హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుంది. అయితే నేరుగా వెళ్లే బస్సు లేకపోవడంతో మొదట మక్తల్, మహబూబ్‌నగర్ లేదా జడ్చర్ల వరకు వెళ్లి అక్కడి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరే బస్సులు ఎక్కాల్సి వస్తోంది.ప్రజలు వాపోతున్నారు





# ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి

– గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలి
: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
– ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలు పంపాలి




**మహబూబ్ నగర్ ఆగస్టు 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇట్టి సమీక్ష లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారూఖీ, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీ భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామని, ఈ నెలలోనే 16, 17 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపాలని, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పిడిసిఎల్ సీఎండీలు, రెడ్కో విసి ఎండి ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమీక్ష లో అర్ బి ఈ.ఈ దేశ్యా నాయక్, రెడ్కోఉమ్మడి జిల్లా మేనేజర్ మనోహర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమానురాగాలకు సూచికమే రాఖీ పండగ...

రాఖీ పండుగతో... ప్రతి ఇంట్లో సందడే...



**జడ్చర్ల, ఆగస్టు 09, ప్రజా జ్యోతి** బీ ద్వాపరయుగంలో ద్రౌపది, శ్రీకృష్ణుల అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారడాన్ని గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందని, దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడిన నాటి నుండి నేటి వరకు ఈ రాఖీ పండుగ ఆనవాయితీగా వస్తూనే ఉన్నది. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్న, తమ్ముునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్ని, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ పండగ మహత్యం.

## అన్నా చెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పండుగ

ప్రతి ఇంటా ఘనంగా రాఖీ పండుగ



**నర్వ ఆగస్టు 9 (ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండలం లోని ఆయా గ్రామాల్లో మండల ప్రజలు శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ పండుగను, ప్రతి ఇంట ఘనంగాజరుపుకొని స్వీట్లను పంచుకు తిన్నారు, ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంతారెడ్డి, హైదరాబాదులోని తనక్కాచెల్లెళ్ల తో రాఖీలు కట్టించుకున్నానంతరం ఆయన రాఖీ పౌర్ణమి గురించి వివరించారు రాఖీ పౌర్ణమి, నీకు నేను రక్ష. నాకు నీవు రక్ష అంటూ అన్యోన్యంగా సంస్కృతి సంప్రదాయాల మేలవింపుగా జరుపుకునే పండుగలలో రాఖీ పౌర్ణమి ఒకటి. అందుకే రాఖీ పౌర్ణమి సందర్భంగా లితః అన్నాచెల్లెళ్ల బంధం మరింత బలపడాలని కోరుకుంటూ. రాష్ట్రంలోని అక్కా చెల్లెళ్లు అన్నాదమ్ముల్లందరికీ పౌర్ణమి శుభాకాంక్షలు అని బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణపేట జిల్లా నర్వ మండలం

## దేవాలయంలో కొనసాగుతున్న అఖండ భజన..



**దేవరకద్ర ఆగస్టు 9 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా శనివారం రాత్రి అఖండ భజన కార్యక్రమం కొనసాగుతున్నది. శ్రావణమాసం సందర్భంగా 41 రోజుల పాటు ఆలయంలో అఖండ దీపారాధన ఏర్పాటు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ప్రేమాను రాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి..

తమ్మునికి రాఖీ కట్టిన అక్క చెల్లెలు..



**చిన్నంబావి మండలం. ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)** ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి, నీకు నేను రక్ష. నాకు నీవు రక్ష అంటూ అన్యోన్యంగా సంస్కృతి సంప్రదాయాల మేలవింపుగా జరుపుకునే పండుగలలో రాఖీ పౌర్ణమి ఒకటి అందుకే శనివారము రాఖీ పౌర్ణమి సంధర్భంగా ఈ తమ్మునికి అక్క చెల్లెలు రాఖీ కట్టారు. అన్నా చెల్లెలు అక్క అన్న మధ్య బంధం మరింత బలపడాలని కోరుకుంటూ అక్కా చెల్లెళ్లు, అన్నాదమ్ముల్లందరికీ రాఖీ కట్టారు. తదుపరి స్వీటు పంచిపెట్టారు. గడ్డం నందిని హిమాంచ్ సుంకిశాల నవస్మిత ఉన్నారు

# శనేశ్వర స్వామికి శ్రావణ మాస అభిషేక పూజలు

-పరమశివునికి మహాన్యాస రుద్రాభిషేకాలు

**నాగర్ కర్నూల్ : ఆగస్టు 09 ప్రజా జ్యోతి** శ్రీ విశ్వవసు సంవత్సరం శ్రావణమాస శుక్ల పక్షం శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిల తైల అభిషేక, అర్చన, తదియ ప్రత్యేక పూజలు, అభిషేకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం శ్రావణ పౌర్ణమి తిథి నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించిన్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రావణమాసంలో భక్తి పూర్వకంగా స్వామివారిని కొలచడం ఎంతో విశేష ఫలితం,భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి,నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితం ఉంటుందన్నారు. గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక అర్చనలు, రుద్రాభిషేకపూజలు, ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు



జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు చేశారని గణపతి, నందీశ్వర స్వామికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించి భక్తులకు ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య, వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమా మహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం..

జవహర్ నవోదయ విద్యాలయం మంజూరుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు


జడ్చర్ల నియోజకవర్గం లో విద్యా రంగంలో స్వర్ణయుగం ప్రారంభం...మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత

రూ.150 కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్, ట్రిపుల్ ఐటీతో జడ్చర్లకు విద్యా బలోపేతం

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి ఫలిత గా ఎడ్యుకేషన్ హబ్ గా మారుతున్న జడ్చర్ల

? ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కి కాంగ్రెస్ నేతల కితాబు

**జడ్చర్ల, ఆగస్టు 09, ప్రజా జ్యోతి:**
జడ్చర్ల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సహకారంతో బాలానగర్ మండలం పెద్దయిపల్లి సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు కావడం ఎంతో శుభ పరిణామమని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ. 150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మహబూబ్‌నగర్ జడ్చర్ల మధ్య ట్రిపుల్ ఐటీ కళాశాల మంజూరు కావడం విద్యా రంగ అభివృద్ధికి పెద్ద ఉదాహరణ అన్నారు. ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో జవహర్ నవోదయ విద్యాలయం బాలానగర్ మండలం పెద్దయిపల్లి దగ్గర మంజూరు చేయించారు. జడ్చర్ల నియోజకవర్గాన్ని విద్యా ప్రగతిపథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్



రెడ్డి కృషి ప్రశంసనీయం అన్నారు. రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిత్యానందం, గౌస్ రబ్బానీ, మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, అశోక్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లు హాలో చైతన్య చౌహాన్, కుమ్మరి రాజు, ఎస్ రమేష్, గుండు ఉమాదేవి, కాంగ్రెస్ నాయకులు, మాలిక్ షాకీర్, వంశీకృష్ణ, జగదీశ్వర చారి, తుంగ రఘు, చాగంటి రఘు, అనుప కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి , కోడిగంటి రవీందర్, కింగ్ కాజా , బాలు, ఎర్ర ఆనంద్, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఫోటోజి సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

# కన్నులపండుగగా స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణం,రథోత్సవం

మల్దకల్ ఆగస్టు 09(ప్రజా జ్యోతి డివిజన్) :జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం రాఖీ పౌర్ణమి సందర్భంగా వైభవంగా జరిగింది. ప్రతినెల పౌర్ణమి రోజున జరిగే కళ్యాణంలో భాగంగా శనివారం మల్దకల్ మండల కేంద్రానికి చెందిన దామ శంకరయ్య పార్వతమ్మ



అనంతరం కళ్యాణ దాతలకు శాలువాతో పట్వారి అరవిందరావు సత్కరించి, తీర్థప్రసాదములు అందజేశారు. తిమ్మప్ప స్వామి దేవాలయమునకు చిన్న తేరు ను చేయించి నేటికి 13సంవత్సరముల సందర్భంగా స్వామి వారి కళ్యాణం తర్వాత చిన్న తేరు పై స్వామి వారిని ఊరేగించారు. తేరు దాతలైన దామ శంకరయ్య పార్వతమ్మ దంపతులు, తాటికుంట గ్రామానికి చెందిన గజేంద్ర రెడ్డి, మధుమిత దంపతులు, రాజశేఖర్ రెడ్డి, సుజాత దంపతులు నిర్వహించారు. కుటుంబీకులకు శాలువాలతో సత్కరించారు. తిలకించిన భక్తులకు దామ శంకరయ్య కుటుంబీకులు అన్నదానము చేశారు.

## పాలెం వెంకన్న దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నాగర్ కర్నూల్ : ఆగస్టు 09 ప్రజా జ్యోతి** బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ రాఖీ పౌర్ణమి శనివారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన ఆలయ అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 36 కుటుంబాలు సామూహికంగా వ్రతాలు చేశారని అన్నారు. శ్రీ సత్యనారాయణ స్వామి కథ విన్నా, పూజించిన,విశేష ఫలితం,తీర్థ ప్రసాదాలను స్వీకరించిన వారికి ఫలితం దక్కుతుందని కోరిన కోరికలు నెరవేరుతాయినీ అన్నారు. భక్తులకు ప్రతి రోజు దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేశారని మాజీ ధర్మకర్త గాడి సురేందర్ తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు జయంత్, చక్రపాణి, ఆలయ సిబ్బంది జి. పురుషోత్తం, ఎస్. బాబయ్య , భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ శ్రీను



**నాగర్ కర్నూల్ : ఆగస్టు 09 ప్రజా జ్యోతి** జీవీకే ఈఎంఆర్ఐ కోదర్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను నాగర్ కర్నూలు జిల్లా మేనేజర్ బి.శ్రీను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు మరియు వాటి పనితీరును మందులు మరియు రికార్డులను పరిశీలించి అంబులెన్సు లో ఏమైన సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సరిచూసుకోవాలన్నారు. కేసు వచ్చిన తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని,అంబులెన్స్ సిబ్బంది అందుబాటులో ఉండాలని క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని అన్నారు. ఆయన వెంట అంబులెన్స్ సిబ్బంది ప్రకాష్,రమణ ఉన్నారు.

## రాఖీ పౌర్ణమి వేళ.. ప్రయాణికులతో కిటకిటలాడిన ఆర్టీసీ బస్సులు..



**దేవరకద్ర ఆగస్టు 9 ప్రజాజ్యోతి** రాఖీ పౌర్ణమి వేళ శనివారము ప్రయాణికులతో ఆర్టీసీ బస్సులు మొత్తం కిటకిటలాడాయి. దూర ప్రాంతాల్లో ఉన్న అక్క చెల్లెలు అందరు కూడా సొంత గ్రామాలకు చేరుకొని అన్నా తమ్ముళ్లకు రాఖీలు కట్టారు. ఒకపక్క వర్షం కురుస్తున్న కూడా ప్రయాణికులు రోడ్లపై నిలబడి బస్సుల కోసము కాస్త పడిగాపులు కాశారు. మొత్తం మీద రాఖీ పౌర్ణమి సందర్భంగా లాభాల బాటలో నడిచింది.

# అక్రిడిటేషన్ కార్డుల పేరుతో విలేకరులను అవమానిస్తున చిన్నంబావి మండల అధికార పార్టీ నాయకులు


బిజెపి రాష్ట్ర నాయకులు, కురువ చిన్న మల్లయ్య

అక్రిడిటేషన్ కార్డు లేదనే పేరుతో అవమానించడం, వివక్ష చూపడం సరైంది కాదు



**చిన్నంబావి మండలం, (ప్రజాజ్యోతి) ఆగస్టు 9 శనివారం** చిన్నంబావి మండల కేంద్రంలో కేంద్రంలోని విలేకరుల సమావేశం నిర్వహించిన బీజేపీ రాష్ట్ర నాయకులు చిన్న మల్లయ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని వివిధ మండలాలలో అధికార పార్టీ నాయకులు విలేకరులను ప్రతి మీటింగ్ లో అక్రిడేషన్ కార్డుల పేరుతో అవమానిస్తూ వస్తునారు. విలేకారులు చిన్న పత్రిక నా, పెద్ద పత్రిక నా, తేడా చూడకుండా విలేకరులని గౌరవించా లే తప్ప అవమానించకూడదు అని ఈ సందర్భంగా అన్నారు. వార్తలు రాసే ప్రతి ఒక్కరు విలేకరులే నని గుర్తుంచుకోవాలి. అక్రిడేషన్ కార్డు ప్రమాణికం కాదు అని, ఆయా సంస్థలు ఇచ్చిన గుర్తింపు కార్డులు మాత్రమే ప్రమాణికము అని యూనియన్ నాయకులు చెబుతున్న రాజకీయ నాయకులకు అర్థం కావడం లేదు. పదే పదే అక్రిడేషన్ కార్డుల పేరుతో విలేకరులను అవమానిస్తూ చిన్నచూపు చూస్తున్న కొంతమంది రాజకీయ నాయకులు, చిన్నంబావి మండల అధికార పార్టీ నాయకులు అధికారం మదం తోని ప్రతిసారి అక్రిడేషన్ కార్డు ఉన్నవాళ్లే చేసి మాట్లాడడం సరైన విధానం కాదు అని గుర్తు చేశారు. అక్రిడేషన్ కార్డులు పేరుతో విలేకరుల వ్యవస్థలో రెండు వర్గాలుగా తయారు చేస్తున్న రాజకీయ నాయకులు. పెద్ద పేపర్ వాళ్ళు విలేకరులుగా కనిపిస్తున్నారు. వాళ్లు వార్తలు రాసిన రాయకపోయినా మాకు మిత్రులు అన్నట్టు రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారు. మిగతా వాళ్ళు వార్తలు రాసే రిపోర్టర్లు అక్రిడేషన్ కార్డు లేదు కాబట్టి వాళ్ళు రిపోర్టర్లు కాదు అన్నట్టు మాట్లాడుతున్నారు. జర్నలిస్టులందరు ఐక్యతతో ఉండాలని, కొంతమంది అక్రిడేషన్ కార్డు లేదనే పేరుతో వివక్ష చూపడం సరైంది కాదని, ఇది చట్ట వ్యతిరేకమైన చర్య అన్నారు. జర్నలిస్టును గుర్తించడం అంటే భారత ప్రభుత్వం ఆమోదించిన పత్రిక గుర్తింపు కార్డు మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. అక్రిడేషన్ అనేది కేవలం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకంలో భాగంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా అక్రిడేషన్ లేదనే పేరుతో విలేకరుల పట్ల, అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు విలేకరుల పై వివక్ష చూపించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అలా ఉంటే రానున్న రోజుల్లో విలేకరులు మరియు జనమే కచ్చితంగా అధికార పార్టీకి బుద్ధి చెప్తారని విలేకరుల తరపున హెచ్చరిస్తునమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మరియు బిజెపి పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు





గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు

ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి

లిఏజెన్సీ ప్రాంత అధికారులు

ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండిలి

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు09:**జిల్లా కలెక్టర్లతో విద్యుత్ శాఖ పై సెక్రటేరియట్ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వీడియో కాన్ఫరెన్స్.రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు.జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ క్యాంపు ఆఫీస్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ టి కంపెనీలకు హైద్రాబాద్ వేదికగా మారింది

-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 09 ప్రజా జ్యోతి** ఐ టి కంపెనీలకు హైదరాబాద్ వేదికగా మారిందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ హైటెక్ సిటీ లో సాఫ్ట్ వేర్ కంపెనీని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేత్రుత్వంలో తెలంగాణ లో ఐ టి రంగం అభివృద్ధి చెడుతుందని, అందుకోసం వారు నిర్విరామం కృషి చేస్తున్నారని సాఫ్ట్ వేర్ కంపెనీలకు చేయూతను అందించడానికి ఐ.టి ఐటీ పాలసిని తేవడం జరిగిందని ప్రస్తుతం దిగ్గజ కంపెనీలకు హైదరాబాద్ వేదికగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టెక్నాలజీ సర్వీస్ ఛైర్మన్ మన్నే సతీష్, జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్,కంపెనీ అధినేత ప్రవీణ్ రెడ్డి,కంపెనీ డైరెక్టర్ సృజని ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాల మేరకు చెరువు కట్ట మరమ్మత్తులు చేపట్టిన ఇరిగేషన్ అధికారులు



**నర్వ ఆగస్టు 9 ( ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండలం సి పురం గ్రామ ఉర చెరువు కు వరద నీరు అధికంగా రావడంతో నిండుకుండలా చెరువు నిండి నీళ్లు తొలకలు పడుతుండగా ఇంతవరకే చెరువు గండిపడి ఉండెను ప్రస్తుతం ప్రమాదకరంగా ఉందని భావించిన రైతులు ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య దృష్టికి తీసుకురాగా ఈ ప్రమాదకరమైన విషయాన్ని తక్షణమే ఆయన మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు, మంత్రి ఆదేశాల మేరకు సంబంధిత ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ అధికారులు హుటాహుటిన శనివారం సెలవు దినమైనప్పటికీ, అధికార యంత్రాంగం చెరువు కట్టను పరిశీలించి, పైనుండి చెరువులోనికి వస్తున్న వరద నీటిని చెరువు పక్క నుండి దిగువకు వెళ్ళిపోయేందుకు
చర్యలు తీసుకొని జెసిబి ద్వారా
మరమ్మత్తుల పనులను చేపట్టారు, ఈ చెరువు కట్టని సయ్యద్దిన్, తాసిల్దార్ మల్లారెడ్డి, ఆ గ్రామాల రైతులు కాంగ్రెస్ నాయకులు శరణప్ప, శ్రీనివాస్ రెడ్డి వివేకవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు


**-నల్లమల్ల తరహాలోనే రాష్ట్రంలో ఇతర జిల్లాల్లోనూ ప్రారంభిస్తాం**

**-ఇందిరా సౌర గిరిజల వికాస పథకం అమలును వేగవంతం చేయాలి**

**సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 9(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాట్లను ఏర్పాటు చేస్తామని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసింది ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గం లో ప్రారంభించాం ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్సీఎండీలు, ఆర్ ఇ డి సి ఓ వీసీ మరియు ఎండి ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై




ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6.70 లక్షల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోనీ తన ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ద్వారా చేపట్టిన ఉద్యాన పంటల సాగు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగానే జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి కలెక్టర్ వివరించారు.ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా రానున్న రెండు సంవత్సరాల్లో ఆర్థిక వనరులుపెంపొందించుకొని చెంచులు గిరిజనుల జీవనోపాదులు మెరుగుపడను ఉన్నాయని, జిల్లా యంత్రాంగం గిరిజనుల సాగు పై ప్రత్యేక దృష్టి సాధించిందని కలెక్టర్ తెలిపారు ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమాను రాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి..

**అన్నా తమ్మునికి రాఖీ కట్టిన చెల్లెలు..**

**దేవరకద్ర ఆగస్టు 9 ప్రజా జ్యోతి** అన్నా చెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి, నీకు నేను రక్ష.. నాకు నీవు రక్ష అంటూ అన్యోన్యంగా సంస్కృతి సంప్రదాయాల మేలవింపుగా జరుపుకునే పండుగలలో రాఖీ పౌర్ణమి ఒకటి అందుకే శనివారము రాఖీ పౌర్ణమి సంధర్భంగా ఈ అన్నా తమ్మునికి చెల్లెలు రాఖీ కట్టారు. అన్నా చెల్లెలు అక్క అన్న మధ్య బంధం మరింత బలపడాలని కోరుకుంటూ అక్కా చెల్లెళ్లు, అన్నాదమ్ముల్లందరికీ రాఖీ కట్టారు. తదుపరి స్వీటు పంచిపెట్టారు.






## వైభవంగా భక్త మార్కండేయ ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు09:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని పెదిరిపాడ్ గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ శ్రీ భక్త మార్కండేయ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంఘ భవనం నుంచి భక్తులు ఏకరూప దుస్తువులు ధరించి ఊరేగింపుగా మార్కండేయ ఆలయంలో చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు,గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నుంచి చెత్తను తీశారు, ఎత్తడం మరిచారు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** ఆగస్టు09 :నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని దామగన్ పూర్ గ్రామంలో డ్రైనేజీ నుండి చెత్తను తీసి బయట వేశారు కానీ ఎత్తడం మర్చిపోయారు. గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు ప్రభుత్వం నుండి జీతాలు ఇవ్వడం జరుగుతుంది కానీ ఎక్కడ చెత్త అక్కడే వేయడం జరిగింది. ఇలా వేయడం వలన కాలనీవాసులకు దుర్వాసనతో దోమల బెదరలతో అనారోగ్య పాలవుతున్నారు. పంచాయతీ కార్యదర్శికి చెప్పిన కూడా ఫలితం లేదంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల అధికారులు స్పందించి దామగన్ పూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న చెత్తను ఎత్తేసి శుభ్రంగా ఉంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి గంప జాతర



**మల్దకల్ ఆగస్టు09(ప్రజా జ్యోతి డివిజన్):**మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శనివారం పౌర్ణమి సందర్భంగా గంప జాతర నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకి సేవలో సమీపంలోని దేవర గట్టుపై వెలిసిన శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయానికి ఊరేగింపుగా వెళ్లి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని దశమి కట్ట వద్ద గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా స్వామి వారిని తీసుకువచ్చి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, రవి, వాల్మీకి పూజారులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన కాదు ఇది రాష్ట్రం లో రాక్షస పాలన నడుస్తోంది రాష్ట్ర బిజెపి

. నాయకులు కురువ చిన్న మల్లయ్య

**చిన్నంబావి మండలం, (ప్రజాజ్యోతి) ఆగస్టు 9** చిన్నంబావి మండల కేంద్రంలోని బిజెపి,పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య విలేకరుల సమావేశంలో, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో రాక్షస పాలన నడుస్తుంది దీనికి నిదర్శనం గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాదాసి కురువలను ఎస్సీ జాబితాలో చేరుస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారు. ఎన్నో పోరాటాలు చేసినా ఫలితం దక్కలేదని అన్నారు. అలాగే శ్రీశైలం 98 జీవో నిర్వాసితులకు కూడా మోసం చేశారు. అప్పుడున ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు రాకుంటే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి చిన్నంబావి అందిరి చెట్టుకు వేలాడదీస్తానని మాయమాటలు చెప్పారు. 98 జీవో నిర్వాసితులు ఉద్యోగాలు కలలే మిగిలింది అన్నారు. ఇక్కడున్న చిన్న మారూర్ ఇరిగేషన్ లిఫ్ట్ పట్టించుకునే పాపాన పోలేదు. సరైన టైంలో మోటర్లను రన్ చేసి ఉంటే రైతుల పంటలు పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉండేది కాదన్నారు పక్కన కృష్ణానది ఉన్న రైతులకు నీళ్ల ఇవ్వని పరిస్థితి ఏర్పడినది. చాలా మంది రైతులు పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారు. ప్రభుత్వం కూడా నష్టపరిహారం ఇస్తామని ఇవ్వలేదు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన వెంటనే 98 జీవో నిర్వసితులకు ఉద్యోగాలు ఇస్తామని మాటలు చెప్పి ఓట్లు దండుకున్నారు. కానీ ఇప్పటివరకు ఇలాంటి ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. ఎలక్షన్ లో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి అమలు చేసే వరకు బిజెపి పార్టీ తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు అందరూ కలిసి ఢిల్లీలో



బీసీలకు 42 రిజర్వేషన్ కావాలని జంతర్ మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమం చేపట్టారు. బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని బిజెపి, రాష్ట్ర నాయకులు మాదాసి కురువ చిన్న మల్లయ్య డిమాండ్ చేశారు. బీసీలు 50 శాతం ఇప్పటికే ఉన్నారు. జనాభా ప్రతిపాదికన సర్పంచులు, ఎంపీటీసీలు, పోటీ చేసేందుకు వీలు కల్పించాలన్నారు. ఇప్పుడు 42 టిక్ మార్క్ పెట్టి మిగతా మొత్తం మీరు మీ ఖాతాలో జమ చేసుకోవాలని అనుకుంటున్నారు. ఇది కరెక్ట్ కాదు ఈ ప్రభుత్వం చేసే ప్రతి తప్పును ప్రజల తరఫున వ్యతిరేకిస్తాము అని అన్నారు. భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో కచ్చితంగా లోకల్ బాడీ ఎలక్షన్ లలో కచ్చితంగా సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కైవసం చేసుకుంటామన్నారు. మహబూబ్ నగర్ జిల్లా ఒకటే కాదు తెలంగాణలో ఇతర పార్టీ నాయకులు టిఆర్ఎస్, కాంగ్రెస్, మాజీ ఎమ్మెల్యేలు, ప్రస్తుత ఎమ్మెల్యేలు భారతీయ జనతా పార్టీ నాయకులకు టచ్ లో ఉన్నారని మాదాసి కురువ చిన్న మల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు మాదాసి కురువ చిన్న మల్లయ్య, మరియు చిన్నంబావి మండల బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించని ఆర్టీసీ బస్సులు పడిగా పులుకాస్తున్న ప్రయాణికులు



నర్వ టు వయా మరికల్ హైదరాబాదుకు బస్సు సౌకర్యం కల్పించాలని



**నర్వ, ఆగస్టు 9 ( ప్రజా జ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రం నర్వ నుంచి వయా మరికల్ మీదుగా గతంలో నడిచిన విధంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు నేరుగా బస్సు సదుపాయం లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వైద్య అవసరాలు, విద్య, ఉద్యోగాలు, వ్యక్తిగత పనులు కోసం ప్రతిరోజూ పలువురు హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుంది. అయితే నేరుగా వెళ్లే బస్సు లేకపోవడంతో మొదట మక్తల్, మహబూబ్‌నగర్ లేదా జడ్చర్ల వరకు వెళ్లి అక్కడి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరే బస్సులు ఎక్కాల్సి వస్తోంది.ప్రజలు వాపోతున్నారు, నర్వ నుండి ఉదయం, సాయంత్రం నేరుగా హైదరాబాద్కు బస్సులు నడిపిస్తే సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయి. ప్రస్తుతం ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి మారుతూ ప్రయాణం చేయడం వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలతో ఉన్న తల్లిదండ్రులు, విద్యార్థులకు చాలా ఇబ్బందుల గురవుతున్నారు మహబూబ్‌నగర్, నారాయణపేట బస్సులు మరికల్ టు ఆత్మకూరు వెళ్లే బస్సులు నిర్ణీత సమయానికి రావాల్సిన వి గంటల తరబడి ఆలస్యంగా రావడం వల్ల రాంపూర్ గేటు వద్ద ప్రయాణికులు ఎక్కువసేపు బస్ స్టాండ్లలో వేచి చూడాల్సి వస్తోంది. దాంతో కొన్నిసార్లు హైదరాబాద్‌లోని పనులు కూడా ఆలస్యమవుతున్నాయి.స్థానిక ప్రజలు, వ్యాపారులు, విద్యార్థి సంఘాలు పలుమార్లు ఆర్టీసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి స్పందన కానరావడం లేదని మండల ప్రజలు అనుకుంటున్నారు, నర్వ నుంచి హైదరాబాద్ వరకు నేరుగా బస్సు సర్వీసులు ప్రారంభిస్తే ఈ ప్రాంత ప్రజలకు మాత్రమే కాకుండా సమీప గ్రామాల వారికి కూడా ప్రయోజనం కలుగుతుందని వారు పేర్కొంటున్నారు.రానున్న పండుగలు, ఉద్యోగ పరీక్షలు, విద్యా సంవత్సరం ప్రారంభం దృష్ట్యా ఆయా కార్యాలయాల్లో , ఉద్యోగులు ఉపాధ్యాయులకు ఉపయోగపడతాయని నర్వ మండల కేంద్రం నుండి ఉదయము సాయంత్రం రెండు సార్లు గతంలో మాదిరిగానే సమయాన్ని కేటాయించి బస్సు సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు09:మద్దూరు** మున్సిపాలిటీ కేంద్రంలో పద్మశాలీల ఆరాధ్య దైవమైన శ్రీ మార్కండేయ స్వామి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రతి ఏటా రాఖీ పౌర్ణమి రోజు నిర్వహించే శ్రీ మార్కండేయ స్వామి ఉత్సవాలు, స్వామివారికి అభిషేకం, గాయత్రీ ధారణ, మరియు పురవీధుల గుండా స్వామివారి పల్లకి సేవ పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి, కార్య నిర్వాహణాధికారి మరియు సభ్యులు, కుల బంధువులు పాల్గొన్నారు.

## నర్వలో ప్రతి ఇంట రాఖీ పండుగ

రాఖీ కట్టుకున్న ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి



**నరు ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)** అన్నా చెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి, నీకు నేను రక్ష . నాకు నీవు రక్ష అంటూ అన్యోన్యంగా సంస్కృతి సంప్రదాయాల మేలవింపుగా జరుపుకునే పండుగలలో రాఖీ పౌర్ణమి ఒకటి. అందుకే రాఖ పౌర్ణమి సందర్భంగా ఈ అన్నాచెల్లెళ్ల రాఖీ రక్షాబంధన్ లతో నా చెల్లెల బంధం మరింతగా బలపడాలని కోరుకుంటూ రాఖీ పండుగను జరుపుకున్నారు, ఈ సందర్భంగా నర్వ మండల కేంద్రంలోని దంతర్ పల్లి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ లీడర్, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఆయన స్వగృహంలో అక్కచెల్లెళ్లతో రాఖీ కట్టించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఇదేవిధంగా మండలం గ్రామాలలో చిన్నారులు, ప్రతి ఇంట రక్షాబంధన్ కార్యక్రమాన్ని జరుపుకున్నారు

## ఈనెల 10న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్



**నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్ట్ 09ప్రజా జ్యోతి** మహబూబ్ నాగర్ లో ఈ నెల 30,31 తేదీలలో జరగనున్న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల కోసం క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ ఈ నెల 10న, కల్వకుర్తిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతుందని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వాములు శనివారం తెలిపారు. ఈ ఎంపిక ఉ : 9 గంటలకు ప్రారంభమవుతుందని అండర్ 14,16,18,20 విభాగాలకు చెందిన క్రీడాకారులు హాజరు కావాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నాగర్ కర్నూల్ : ఆగస్టు 9 ప్రజా జ్యోతి**

నేడు (ఆదివారం) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి మ: 2 గంటల వరకు 33/11 సబ్‌స్టేషన్ నాగర్ కర్నూల్ టౌన్ 1 ఫీడర్ కు సంబంధించిన ప్రాంతాలలో హౌసింగ్ బోర్డ్,బీసీ కాలనీ,ఈశ్వర్ కాలనీ,రాఘవేంద్ర కాలనీ,ఎర్రగడ్డ,మున్నూరుకాపు ఫంక్షన్ హాల్, కొల్లాపూర్ ఎక్స్ రోడ్,శ్రీపురం రోడ్డు ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్ ల వద్ద ఉన్న స్విచ్చుల మరమ్మత్తులు,మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 వరకు 33/11 సబ్ స్టేషన్ 11 కెవి టౌన్ ఫీడర్ 2 ప్రాంతాలు ఉయ్యాలవాడ నుండి బస్టాండ్ వరకు రోడ్డుకు ఇరువైపులా ట్రాన్స్ఫార్మర్ ల స్విచ్చుల మరమ్మత్తులు, 33/11 కెవి సబ్ స్టేషన్ నాగర్ కర్నూల్ సబ్ స్టేషన్ ఏ బి స్విచ్చులు మరియు ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఉన్నటువంటి ఏ బి సి స్విచ్ మరమ్మత్తుల కారణంగా సందర్భంగా విద్యుత్ అంతరాయము జరుగుతుందని ప్రజలు సహకరించాలని ఏ డి ఇ శ్రీనివాసులు తెలిపారు.

## మహేశ్వరం ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం

**మహేశ్వరంలో ప్రభుత్వ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యానికి నిదర్శనం**

**డాక్టర్ వైద్యం చేసి వేయవలిన కుట్లు,గాజు పెంకును లోపలే పెట్టి కుట్లు వేసిన వాచ్ మెన్**

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి : బాధితుల డిమాండ్**

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రిలో గత నెల 27వ. తేదీ నా నందిగామ గిరి వర్మ అనే బాలుడు సాయంత్రం సమయంలో బయట ఆడుకుంటుండగా గాజు పెంకు కాలికి గుచ్చుకోవడంతో స్థానికంగా ఉన్న ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకెళ్లారు.డ్యూటీలో ఉన్న డాక్టర్ నిర్లక్ష్యంగా అక్కడే డ్యూటీ లో ఉన్న గేట్ వాచ్మెన్ తో కుట్లు వేయించడం వల్ల గాజు పెంకు కాలులోనే ఉండగానే కుట్లు వేయడం దారుణం.గాయం అయిన కాలు వాపు రావడంతో భయంతో ఒక రెండు రోజులు గడిచిన అనంతరం మరల హాస్పిటల్ కు వెళ్ళగా మాత్రలు రాసి పంపించారు. ఆల మూడు సార్లు వచ్చిన అదే పద్ధతిలో వచ్చిన బాలుడిని పంపించారు.కాలు వాపు మరింత రావడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో స్కానింగ్ తియగా గాజు పెంకు ఉందని డాక్టర్ చెప్పగా శుక్రవారం సాయంత్రం అతనికి సర్జరీ చేసి గాజు పెంకు బయటకు తీసారు.పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రి వెళ్లలేక ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే డాక్టర్లు ఇలా నిర్లక్ష్యం చేస్తే పేద ప్రజలు ఎక్కడికి వెళ్లాలి అని బాధితులు ప్రశ్నించారు. అలాగే బాలుడిని ట్రీట్మెంట్ చేసిన డాక్టర్ పైన తగిన చర్యలు తీసుకోవాలిని బాధితులు డిమాండ్ చేశారు.

## హిమాయత్ సాగర్ నీరు విడుదల

## రాజేంద్రనగర్ సర్వీస్ రోడ్డు మూసివేత

రంగారెడ్డి : గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హిమాయత్ సాగర్ నిండుకుండను తలపిస్తుంది. హిమాయత్ సాగర్ నీటిమట్టం పెరగడంతో వెంటనే అప్రమత్తమైన జలమండలి అధికారులు నిన్న 4 గేట్స్ 1 ఫిట్ ఎత్తి వరద నీరును దిగువ ప్రాంతాలకు విడుదల చేశారు. దీంతో వరద నీరు హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై నుండి వెళ్తుండడంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు రాజేంద్రనగర్ సర్వీస్ రోడ్డులో రాకపోకలు నిలిపివేశారు.ప్రధానంగా సర్వీస్ రోడ్డులో రాజేంద్రనగర్ నుండి అప్పా జంక్షన్ వెళ్లేవారు, అప్పా జంక్షన్ నుండి రాజేంద్రనగర్ వచ్చేవారు బండ్లగూడ కిస్మత్పూర్ బుద్వేల్ నుండి వెళ్లాలని సూచించారు.

## రైతు బీమా దరఖాస్తుల గడువు ఈ నెల 13 వరకే

**మండల వ్యవసాయ అధికారి అఖిలారెడ్డి**



**నర్వ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి )** రైతు బీమా కోసం దరఖాస్తుల గడువు ఈనెల 13 వరకు చివరి తేదీగా ఉంటుందని నారాయణపేట జిల్లా నర్వ మండలం వ్యవసాయ అధికారిని అఖిలారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు, జూన్ నెల 5,6,2025 వ తేదీ లోపు పట్టాదారు పాసుబుక్కు పొందిన రైతులు మాత్రమే రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు, గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు మరల దరఖాస్తు చేసుకునే అవసరం ఉండదు అని తెలిపారు, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు ఉండే రైతులు మాత్రమే దరఖాస్తుకు అర్హులని తెలిపారు, 1956 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు అని తెలిపారు, ఇంతవరకు రైతులు రైతు బీమా చేసుకున్న రైతులకు సంబంధించిన నామినీలు చనిపోతే వారి పేరును మార్పు చేసుకొనుటకు సంబంధిత గ్రామాల ఏఈఓ లను సంప్రదించాలని తెలిపారు, దరఖాస్తుకు జతపరచవలసిన ధ్రువపత్రాలు పట్టాదారు పాసుపుస్తకం, పట్టాదారు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, బీమా దరఖాస్తు ఫారం, తో సంబంధిత గ్రామాల ఏఈఓ ను కలిసి ఆగస్టు 11 నుండి దరఖాస్తులను ఇవ్వాలని తెలిపారు చివరి తేదీ 12,08,2025 1.పీఎం వరకు ఉంటుందని తెలిపారు

# కాళేశ్వరం బాధ్యత నిర్మాణ సంస్థదే

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా భావించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో తీవ్రమైన లోపాలు, నిర్లక్ష్యం, ఆర్థిక అక్రమాలు చోటు చేసుకున్నట్లు జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని విచారణ కమిషన్ తేల్చింది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బారేజీల నిర్మాణంలో జరిగిన ప్లానింగ్, డిజైన్, నిర్మాణ సంబంధిత తప్పిదాలపై సుమారు 15 నెలల పాటు జరిపిన విచారణ అనంతరం ఆయన నివేదికను ఇటీవల సమర్పించారు. ఈ నివేదిక ప్రకారం.. పనులపై ఎలాంటి బలమైన పర్యవేక్షణ లేకపోవడం, నాణ్యత నియంత్రణలో విఫలమయినట్లు.. నిర్మాణ సమయంలో అవకతవకలకు తావిచ్చే విధంగా నిర్వహణ సాగినట్లు తేలింది.ఘోష్ కమిషన్ ప్రధానంగా ఎల్అండ్‌టీ సంస్థపై తీవ్ర విమర్శలు చేసింది. మేడిగడ్డ బారేజ్‌లో 7వ బ్లాక్ పూర్తిగా దెబ్బతినడంతో, ఆ బ్లాక్ మరమ్మత్తు బాధ్యతను ఎల్అండ్‌టీనే భరిస్తుందని స్పష్టం చేసింది. తమ ఖర్చుతోనే దాన్ని పునరుద్ధరించాలని, అలాగే ఎల్అండ్‌టీకి ఎలాంటి పూర్తి ధృవపత్రాలు ఇవ్వకూడదని నివేదిక పేర్కొంది. ఇదే విధంగా అన్నారం, సుందిల్ల బారేజీలకు బాధ్యత వహించిన సంస్థలు కూడా డిఫెక్ట్ లైయబిలిటీ పీరియడ్‌లో తలెత్తిన లోపాలను తమ ఖర్చుతో పరిష్కరించాలని సూచించింది. కమిషన్ తన నివేదికలో వివిధ స్థాయుల్లో తలెత్తిన లోపాలను వెలుగులోకి తీసుకొచ్చారు. నిర్మాణాల్లో మౌలిక లోపాలు (బ్యారెజ్ పొడవు.. నది వెడల్పు విషయంలో) స్పష్టంగా ఉన్నాయని, ఇవి సాంకేతిక ప్రమా ణాలను, నిబంధనలను ఖచ్చితంగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా బ్యారేజీలు పెర్మియబుల్ ఫౌండేషన్ మీద డిజైన్ చేశారని, వాటిని స్టోరేజ్ స్ట్రక్చర్‌గా వాడారని కమిషన్ పేర్కొంది.



మోడల్ స్టడీలు లేకుండానే డిజైన్‌లను ఆమోదించారని, పనులపై టెక్నికల్ రివ్యూ చేపట్టలేదని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రాజెక్టులో నాణ్యత నియంత్రణ పూర్తిగా అదుపుతప్పిన స్థాయి లో ఉందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా సెకంట్ పైల్స్ వంటి కీలక నిర్మాణ భాగాల్లో నాణ్యతా ప్రమాణాలు అనుసరించలేదని స్పష్టం చేశారు. పనుల అనంతరం ఎలాంటి నిర్వహణ జరగకపోవడం, ప్రీ-పోస్ట్ మాన్సూన్ తనిఖీలను పూర్తిగా విస్మరించడం, నిర్వహణ రిపోర్టులు లేకపోవడం? ఇవన్నీ ప్రొటోకాల్‌ను ధిక్కరించడమే అని కమిషన్ అభిప్రాయప డింది. ప్రాజెక్ట్ వ్యయం కూడా అంచనాలను మించి మూడు రెట్లు పెరిగింది. ప్రారంభంలో రూ. 38,500 కోట్లతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్.. చివరకు రూ. 1,10,248.48 కోట్ల ఖర్చుతో ముగిసింది. ఇది 186 శాతం అధిక వ్యయంగా నమోదైంది. ప్లానింగ్ దశలో నుంచి ఆర్థిక నియంత్రణ పాటిస్తే.. పరిస్థితి ఇంత ఇబ్బందికరంగా మారేది కాదని ఘోష్ తెలిపారు. పలు పనులు పూర్తి కాకముందే ఆయా కంపెనీలకు పూర్తయినట్టు ధృవీకరణ పత్రాలు ఇచ్చారని, ఇది సిస్టమాటిక్ ఫెయిల్యూర్‌గా రిపోర్ట్ ఇచ్చారు.ఇతర అంశాల్లో, ప్రాజెక్ట్‌కు సంబంధించి ఉన్న సీనియర్ ఇంజినీర్లు సీ మురళీధర్, బీ హరిరామ్, ఏ నరేందర్ రెడ్డి, టి శ్రీనివాస్, ఓంకార్ సింగ్‌లు కమిషన్ ముందు తప్పుల సమాచారం ఇచ్చినట్టు తేలింది. కొంతమంది నిజాలను దాచారని, కొంతమంది తప్పుడు వివరాలతో కమిషన్‌ను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించారని నివేదికలో పేర్కొనడం గమనార్హం.